# 132

(I)

Total No. of Questions : 21

Total No. of Printed Pages : 2

Reg. No.

# Part – III
# ZOOLOGY
# Paper – I
**(Telugu Version)**

Time : 3 Hours | Max. Marks : 60

**గమనిక :** ఈ క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి.

(1) విభాగము – **'A'** లోని అన్ని ప్రశ్నలకు, విభాగము – **'B'** లోని ఆరు ప్రశ్నలకు, విభాగము – **'C'** లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.

(2) విభాగము – **'A'** లోని ప్రశ్నల సంఖ్య **1** నుండి **10** వరకు **'అతి స్వల్ప'** సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు **5** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. ఈ సమాధానములు ఒకే చోట వరుస క్రమములో వ్రాయవలెను.

(3) విభాగము – **'B'** లోని ప్రశ్నల సంఖ్య **11** నుండి **18** వరకు **'స్వల్ప'** సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు **20** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు **4** మార్కులు.

(4) విభాగము – **'C'** లోని ప్రశ్నల సంఖ్య **19** నుండి **21** వరకు **'దీర్ఘ'** సమాధాన ప్రశ్నలు. ప్రతి సమాధానము **60** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

(5) విభాగము – **'B'** మరియు విభాగము – **'C'** ల లోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

## విభాగము – A
**(10×2=20)**

**సూచన :** ఈ క్రింది అన్ని ప్రశ్నలకు **5** పంక్తులలో సమాధానములు వ్రాయండి.

**1.** ప్రోటోస్టోమియా, డ్యూటిరోస్టోమియాలను విభేదీకరించండి.

**2.** ICZN ను విపులీకరించండి.

**3.** హెమటో క్రిట్ విలువ అంటే ఏమిటి ?

**4.** నాళంలోని నాళం వ్యవస్థీకరణ మొట్టమొదట ఏ జంతువులలో కన్పించింది ? వాటి శరీర కుహరం పేరు ఏమిటి ?

**5.** ఆంఫిడ్, ఫాస్మిడ్‌ల మధ్య భేదాన్ని తెల్పండి.



www.eenadupratibha.net

6. బోట్రాయిడల్ కణజాలం అంటే ఏమిటి ?

7. కశాభం అడ్డుకోత పటం గీచి భాగాలను గుర్తించండి.

8. పరాన్నజీవ కాస్ట్రేషన్ అంటే ఏమిటి ? ఉదాహరణ వ్రాయండి.

9. నియోప్లాసియాను నిర్వచించండి. దీనికి ఒక ఉదాహరణ తెలపండి.

10. కొన్ని UV కిరణాల వల్ల మనం పొందే లాభాలు తెల్పండి.

**విభాగము – B** **(6×4=24)**

**సూచన :** ఈ క్రింది వాటిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు **20** పంక్తులలో సమాధానములు వ్రాయుము.

11. జాతిని నిర్వచించండి. జాతి భావనలను వివరించండి.

12. హెవర్షియన్ వ్యవస్థను విపులీకరించండి.

13. క్రస్టేషియన్ల ప్రధాన లక్షణాలు ఏమిటి ?

14. కార్డేట్‌లలో నాలుగు ముఖ్య లక్షణాలు పేర్కొని, ప్రతిదాని ముఖ్య విధిని తెల్పండి.

15. పక్షులు ఎగరడానికి ఏర్పడిన అనుకూలనాలను పేర్కొనండి.

16. పేరామీషియమ్‌లో అడ్డు ద్విధా విచ్ఛిత్తిని గురించి వివరించండి.

17. మిథ్యా పాదములు గురించి ఒక వ్యాఖ్య రాయండి.

18. హైపర్‌ట్రోఫీ మరియు హైపర్‌ప్లాసియాల మధ్య భేదాలను ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి.

**విభాగము – C** **(2×8=16)**

**సూచన :** ఈ క్రింది వాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు **60** పంక్తులలో సమాధానములు వ్రాయుము.

19. శరీర కుహరము అంటే ఏమిటి ? వివిధ రకాల శరీర కుహరాలను ఉదాహరణలు, పటాలతో వివరించండి.

20. మానవుడిలో ప్లాస్మోడియం వైవాక్స్ జీవిత చక్రాన్ని వివరించండి.

21. ఉష్ణోగ్రత ఒక జీవ కారకం అనే విషయాన్ని వ్యాసము వ్రాయండి.

www.eenadupratibha.net